# రాష్ట్ర స్థాయి అవార్డ్ రావడం గొప్ప విషయం

చేసే పనిలో పోటీపడి రాష్ట్ర స్థాయి అవార్డ్ ను సాధించిన కుంట గంగాధర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు, 545 మండలల్లో తాను పని చేస్తున్న మండలాన్ని ప్రథమ స్థానంలో నిల్పడం మన జిల్లాకే గర్వకారణమన్నారు.ఇప్పటి వరకు రెండు సార్లు రాష్ట్ర స్థాయిలో ప్రథమ అవార్డ్ సాధించిన గంగాధర్ వ్యక్తిగత అవార్డ్ ను మూడుసార్లు అందుకున్నారనీ వారు అన్నారు. అవార్డ్ గ్రహిత గంగాధర్ ఐ కె పీ లోని స్త్రీ నిధి తోపాటు పలు అంశాల్లో ఇప్పటి వరకు 11 సార్లు అవార్డు పొందరన్నారు. అవార్డు గ్రహీత గంగాధర్ మాట్లాడుతూ లక్ష్య సాధనకు రోజు వారి ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం ద్వారా వార్షిక లక్ష్యాలను సులభంగా ఇచ్చిన గడువుకు ముందే పూర్తి చేయడంతో రాష్ట్రంలోనే ముందు వరుసలో నిల్వడం జరిగిందన్నారు. ఉద్యోగ సంఘాల నాయకునిగా హక్కుల సాధన కోసం ప్రభుత్వాన్ని అడిగే క్రమంలో తన భాద్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్న ప్రాథమిక సూత్రమునుసరించి విధిని నిర్వహించడం జరిగిందన్నారు. తాను నమ్మిన ఈ సూత్రమే ఇన్ని అవార్డ్ లను తెచ్చి పెట్టిందన్నారు. తన ప్రతిభను గుర్తించిన తన స్వగ్రామంలో తనను సన్మానించిడం పట్ల ఆయన గ్రామస్థులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుచ్చన్న, భీమ్ గల్ ఐకెపి ఏపీఎం ప్రమీల, కమ్మర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



సుంకెట రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె శేఖర్, బిజెపి భీంగల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్, మెండోరా మాజీ సర్పంచ్ రాజేందర్ , గ్రామ కమిటీ అధ్యక్షులు గంగాధర్, దేవనపల్లి సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ బొడ్డు గంగాధర్, మెండోరా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, ఐకెపి సీనియర్ సిసిలు కుంట శ్రీనివాస్, పురాస్తు నరేష్ ఏడెల్లి రవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భూమాయి, వినోద , గ్రామ వార్డు సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వార్డు మెంబర్ ఫిర్యాదు



భిక్కనూరు, బతుకమ్మ : తనపై కులవివక్షతో కూడిన వేధింపులకు పాల్పడుతున్న భిక్కనూరు మండలంలో ని నవ జ్యోతి విలేకర్ పై చర్యలు కోరుతూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు భిక్కనూరు 16వ వార్డు కర్రోల్ల రాజు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై అసత్యపు కథనాలు రాస్తూ నవ జ్యోతి విలేఖరి బెదిరింపులతో పాటు కుల వ్యవస్థతో కూడిన వేధింపులకు పాల్పడుతూ గ్రామంలో తన ప్రతిష్టను దెబ్బతీసేలా చేస్తున్నాడని, సమాజంలో తనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.

నాపై వేధింపులకు ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు విలేకరుల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కోరగా సానుకూలంగా స్పందించి విచారణ చేపడతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఏర్గట్ల పాఠశాలలో మోటివేషనల్ ఉపన్యాసం

ఏర్గట్ల, బతుకమ్మ :సంకల్పం దృఢంగా ఉంటే ఏ పనిలో అయినా విజయం సాధించవచ్చు అని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ వన్నెల్ సత్యకుమారి పేర్కొన్నారు. ఏర్గట్ల లోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన మోటివేషనల్ ప్రోగ్రాంలో ఆమె పాల్గొన్నారు. మైండ్ ఆధీనంలోకి మనం వెళ్లకూడదని, మనమే మైండ్ ను అధీనంలోకి తెచ్చుకోవాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సూచించారు. మనసులోకి సాధారణంగా నెగెటివ్ ఆలోచనలే వస్తాయని, వాటిని పట్టించుకోకూడదు అని పేర్కొన్నారు. సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని తెలిపారు. మాట్లాడే మాటలు,మనసులోని భావాలతో పాటు మన నడవడికని సైతం సానుకూలంగా మార్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

గణితం వంటి క్లిష్టమైన సబ్జెక్టులు చదవడం తమకు రాదని భావించకూడదని సూచించారు. ఎంతటి కఠినమైన సబ్జెక్ట్ అయినా తాము నేర్చుకుంటామనే సానుకూల భావన




పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మైండ్ కి సానుకూల దృక్పథాన్ని అలవాటు చేస్తే ఫలితాలు సైతం సానుకూలంగా వస్తాయని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ అవసరాన్ని నొక్కి చెప్పారు. పనులను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటే విజయం వరిస్తుందని తెలిపారు. విద్యార్థులకు



కీలక సూచనలు చేసిన మోటివేషనల్ స్పీకర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్ ప్రసాద్, రాజశేఖర్, ఎస్ శ్రీనివాస్,విజయ్,రాజేందర్, రాజనర్సయ్య,గంగాధర్, ప్రవీణ్ శర్మ,జ్యోతి,కే శ్రీనివాస్, ట్వింకిల్ కుమార్,నరేష్,గంగా మోహన్,కోమలి,రిషిక, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సృజనాత్మక కార్యశాల

ఏర్గట్ల, బతుకమ్మ :తెలంగాణ సారస్వత పరిషత్, శాంత వసంత ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఏర్గట్ల మండల ఉన్నత విద్యార్థులకు కథ అనే ప్రక్రియ పై సాహిత్య కార్యశాలను ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. విద్యార్థులు సాహిత్య సృజనాత్మకత ను పెంపొందించుకోవడం కోసం వారిలో ఉన్న మెళుకువలను బయట పెట్టడం కోసం తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని సమన్వయకర్త ఏర్గట్ల పాఠశాల తెలుగు పండితులు ప్రవీణ్ కుమార్ శర్మ, విషయ నిపుణులు తాడూరి గంగాధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సాహిత్యం పైన మక్కువ పెంచుకోవాలని, కథలను కవితలను రాయడం ద్వారా మంచి విషయాలు తెలుస్తాయని తద్వారా మంచి ఆలోచనలతో మన జీవితాన్ని ఆనందకరమైన జీవితం గా మార్చుకోవచ్చని అన్నారు. అదే విధంగా చిన్నప్పటినుండి సాహిత్యం పైన



అభిలాష పెంచుకుంటే మంచి గుర్తింపు కూడా లభిస్తుందని ప్రవీణ్ కుమార్ శర్మ తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను బయటకు తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయని, కార్యశాల లో నేర్చుకున్న విషయాలు ఎప్పటికప్పుడు సాధన చేయాలని తెలిపాడు.



తర్వాత విద్యార్థులచే కథలను రాయించడం,అలాగే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మిర్యాల్, తాళ్ల రాంపూర్, ఏర్గట్ల కేజీబీవీ పాఠశాల ఎస్ ఓ సంధ్య, ఉపాధ్యాయులు మమత, కళ్యాణి, రాజయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్లరాంపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఏర్గట్ల, బతుకమ్మ :తాళ్ల రాంపూర్ గ్రామంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను 6 గురు తాళ్ల రాంపూర్ గ్రామ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కార్యకర్తలు అందజేశారు. ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు కొరకు కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాలు సునీల్ కుమార్ కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఆడెం గంగ ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిబ్బ శ్రీనివాస్, తుమ్మల ఆనంద్, ఆవుల దేవన్న, ఆవుసలి శ్రీనివాస్,రాంపల్లి గంగాధర్,సేని గురువయ్య, నూకల అశోక్,క్యాతం నవీన్, గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గర్భ నిరోధక హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రారంభం

**14 సంవత్సరాలలోపు ఆడ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి**

**డాక్టర్ షారోన్ షైనీ క్రిస్టినా**



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇంద ల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్ పివి గర్భాశయ క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ షారోన్ షైని క్రిస్టినా ప్రారంభించారు. హెచ్ పివి హ్యూమన్ పాపిలోమా వైరస్.ఈ వైరస్ వలన గర్భాశయ క్యా న్సర్ రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కావున 14 సంవ త్సరాల వయసు గల ఆడపిల్లలందరికీ హెచ్ పివి వ్యాక్సిన్ వేయిం చాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు నెలల వరకు ఈ వ్యాక్సిన్ అందు బాటులో ఉంటుందన్నారు. ప్రతి పాఠశాలలో చదివే 14 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ కు వేయించుకోవడానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, కుటుంబ పెద్ద అంగీకార పత్రము, తల్లి లేదా నాన్నను తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాలం,ఆరోగ్య కార్యకర్త శారద,వేణుగోపాల్, కావ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిపిఓలకు సమావేశం నిర్వహించిన తహసిల్దార్ బాలయ్య



ఇందల్వాయి, బతుకమ్మ :మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం జిపిఓ లతో తహసిల్దార్ బాలయ్యె సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. గాంధీ జయంతి సందర్భంగా గురువారం జరిగే గ్రామసభలలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,కొత్త రేషన్ కార్డులు/మహాలక్ష్మి/ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్స్,గ్యాస్ సిలిండర్, ఈటిసి, భూభారతి,ఎలక్టోరోల్ ఎంక్వయిరీ చేసి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.